జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం, ఏప్రిల్ 24, 2024 పేజీలు : 08

## టియుడబ్ల్యుజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎండీ రఫీక్



వేములవాడ, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి): వేములవాడ టియుడబ్లుజే హెచ్-143 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా మహ్మద్ రఫీక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం వేములవాడలో జరిగిన ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో అధ్యక్షుడిగా ఎండి రఫీక్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కే నర్సయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ నిరంతరం విలేకరుల సంక్షేమం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. జర్నలిస్టులకు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై ముందుండి పోరాటం చేస్తామన్నారు. త్వరలోనే ప్రెస్ క్లబ్ పూర్తిస్థాయి కార్యవర్గాన్ని మిగతా 2లో..



## నోడౌట్ కరీంనగర్ కాంగ్రెస్
# అభ్యర్థి వెలిచాలనే

- పార్టీ సూచన మేరకే కలిసికట్టుగా పనిచేస్తున్నం
- మాలో ఎలాంటి పొరపొచ్చలు లేవు..
- కాంగ్రెస్ పాంచ్ న్యాయ్ మేనిఫెస్టో బిజెపికి మింగుడుపడటంలేదు..
- కులగణన జరిగితే ప్రాభల్యం తగ్గుతుందని మోడీ భయం..
- బిజెపికి టీం లీడర్ మాత్రమే ఉన్నాడు..
- కాంగ్రెస్ కు రాహుల్ గాంధీతో పాటు టీం మొత్తం ఉంది
- కలిసికట్టుగా పనిచేసి వెలిచాలను గెలిపించండి
- రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ బ్యూరో (ప్రజాజ్యోతి ): వెలిచాల రాజేందర్ పేరున బాగున్నందునే ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశామని,తాము అధిష్టానం సూచన మేరకే పనిచేస్తామని, రాజేందర్ రావు కి సీటు వచ్చే విషయంలో ఎటువంటి సంకోచం లేదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కరీంనగర్ నగరంలోని ఇందిరా భవన్ డిసిసి కార్యాలయంలో మంగళవారం మంత్రి పొన్నం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం నిర్వహించిన నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. కొందరు సీటు విషయంలో తమ పార్టీ శ్రేణులను అయోమయానికి గురి చేస్తున్నారని, పార్టీ సూచన మేరకే తాము మిగతా 2లో..

## కుప్పకూలిన ఓడెడ్ వంతెన

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అధికారుల పర్యవేక్షణ లోపం
ఓడేడ్ వంతెనకు పట్టిన గ్రహణం
తప్పిన ప్రాణ నష్టం



మంథని /ముత్తారం, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) ఓడేడ్ మానేరు నదిపై నిర్మిస్తున్న వంతెన సోమవారం సాయంత్రం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. అధికారుల అలసత్వం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వెరసి వంతెనకు గ్రహణం పట్టింది. వంతెన కూలిన సమయంలో జన సంచారం లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. వంతెన నిర్మాణం పూర్తికాకముందే కూలిపోయిందంటే పనుల నాణ్యత ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. సరిగ్గా 8 ఏళ్ల క్రితం 2016 మిగతా 2లో..

## బిజెపి అభ్యర్థిని మార్చడం అనేది
# పుకారు మాత్రమే



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 22 : పెద్దపల్లి బిజెపి ఎంపీ అభ్యర్థిని మార్చడం అనేది కాంగ్రెస్ పార్టీ లేపిన పుకారు మాత్రమే నని,గోమాస శ్రీనివాస్ కు భీ ఫామ్ నేనే తెచ్చి ఇస్తానని, నేతకాని, మాదిగ కులస్తులు తమ సత్తా చాటాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి జరిగిన నేతకాని –మాదిగల ఆత్మీయ మిగతా 2లో..

- నేతకాని, మాదిగలు సత్తా చూపండి
- గోమాస శ్రీనివాస్ కు భీ ఫామ్ నేనే తెచ్చి ఇస్తా..
- అంబేద్కర్ రాజ్యాంగాన్ని తుంగలో తొక్కింది కాంగ్రెస్ పార్టీయే
- కాంగ్రెస్ ఉదయపూర్ డిక్లరేషన్ లో కుటుంబానికి ఒకరికే సిటీ ఇవ్వాలి
- పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఒకే కుటుంబంలో ముగ్గురికి సీట్ ఇవ్వడం ఏంటి..?
- పెద్దపల్లిలో జరుగుతున్న ఎంపీ ఎన్నిక ధనవంతుడికి పేదోడికి జరుగుతున్న పోరు
- బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి
- ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



## టియుడబ్ల్యుజేహెచ్ 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఎండీ రఫీక్



మొదటిపేజీ తరువాయి..
ఎన్నుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా, సీనియర్ నాయకులు రేగుల రాంప్రసాద్, తాహెర్ పాష, రసూల్, శ్రీనివాస్, అలీ, జితేంద్ర, కనక రెడ్డి, శ్రీహరి, కమలాకర్, బోనాల రవి, వేణు, ప్రవీణ్ ఉన్నారు.

## హనుమాన్ భక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన వీర హనుమాన్ విజయ యాత్రలో భాగంగా మెట్ పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ర్యాలీలో పాల్గొనే భక్తులకు మజ్జిగ, పులిహోర ప్యాకెట్లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, సంఘ సభ్యుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంజన్న స్వామి ఆలయాల్లో జయంతి వేడుకలు

### అధిక సంఖ్యలో పాల్గొని అంజన్నను దర్శించుకున్న భక్తులు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి) : మెట్ ప ల్లి పట్టణంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గోల్ హనుమాన్ ఆలయం, కాశి బాగ్ హనుమాన్ ఆలయల్లో ఘనంగా జయంతిని నిర్వహించారు. హనుమాన్ పల్లకి సేవ పలు మాడవీధుల్లో అంజన్న స్వాములు ఊరేగింపుగా తీసుకెళ్లారు, అంజన్నను దర్శించుకోవడానికి భక్తులు వేకువజామున నుండే ఆంజనేయ స్వామి ఆలయాల వద్ద క్యూలైన్లలో నిలబడి అంజన్న స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ నిర్వాహకులు ఆలయాల్లో సౌకర్యాలు కల్పించారు. ఇందులో భాగంగా భక్తులకు ప్రజలకు తీర్థప్రసాలతో పాటుఅన్నదాన కార్యక్రమాలునిర్వహించారు కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వడి నర్సింగ రావుతో పాటు పలువురు నాయకులు పలు దేవాలయాల్లో అంజన్న స్వామిని దర్శించుకున్నారు.

## వడగాలులతో ఇబ్బందులపై అవగాహన

### అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్



సిరిసిల్ల, ఎప్రిల్ 23, (ప్రజాజ్యోతి): వడగాలులతో ఇబ్బందులపై అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ సూచించారు. వడగాలులతో ఇబ్బందులపై జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగి పోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రచారం చేయాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో ఉమారాణి, డీఆర్డీఓ శేషాద్రి, సీపీఓ శ్రీనివాసాచారి, కలెక్టరేట్ ఏఓ రాంరెడ్డి, డీపీఓ వీర బుచ్చయ్య, డీఎఫ్ఓ శివ ప్రసాద్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్, సెస్ ఎండీ సూర్య చంద్ర, ఆర్అండ్ బీ డీఈ శ్యామ్ సుందర్, డీఈఓ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థిని మార్చడం అనేది పుకారు మాత్రమే

మొదటిపేజీ తరువాయి...
సమ్మేళ సమావేశానికి మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంటులో నేతకాని సామాజిక వర్గం ఓటర్లు ఎక్కువగా ఉన్నారని బిజెపి పార్టీ గుర్తించి, గొమాస శ్రీనివాస్ నీ ఎంపీ అభ్యర్థి గా నిలబెట్టడం జరిగిందని, ఇచ్చిన అవకాశాన్ని నేతకాని సోదరులు, మాదిగ సోదరులు వినియోగించుకొని శ్రీనివాస్ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. గతంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒక మహిళను నిలబెట్టి ధనవంతుడైన వెంకటస్వామిని రెండుసార్లు ఓడించిన చరిత్ర మనకున్నదని గుర్తు చేశారు, ఇప్పుడు మాదిగ నేతకాని ఓట్లు సుమారుగా 4 లక్షలు ఉన్నాయని, గంపగుత్తగా బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్కి పడితే మనం సులభంగా గెలవచ్చని తెలిపారు, దీనికోసం ప్రతి ఎమ్మార్పీఎస్ కార్యకర్త, నేతకాని సోదరుడు పట్టుదలతో పని చేయాలని కోరారు. ఇప్పుడు బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ ని విమర్శించడానికి కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి అంశం దొరకక అభ్యర్థిని మారుస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు, శత్రువు చేసే దుష్ప్రచారాలను ఎవరు కూడా నమ్మొద్దని,బీజేపీ శ్రేణులు అయోమయానికి గురి కావద్దని ధైర్యం నింపారు. 93% ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు టిఆర్ఎస్ పాలనలో రావులు మంత్రులుగా ఉండి సామాజిక న్యాయం చేయలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో రెడ్లు మంత్రులుగా ఉన్నారని, సామాజిక న్యాయం చేయడం లేదని ఆవేదన చెందారు. బిజెపి కేంద్రంలో రెండుసార్లు దళితులైన రామ్నాథ్ కోవింద్ కు ద్రౌపతి మురుముకు దేశ ప్రథమ పౌరులుగా అవకాశం ఇచ్చి సామాజిక న్యాయం అంటే ఏంటో తెలియ



చెప్పారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఒక్క ఎంపీ స్థానం కూడా కేటాయించకుండా మోసం చేసిందని, కచ్చితంగా మాదిగ సోదరులు ఎవరు కూడా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయద్దు అని అన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేసిందని, బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉందని, వర్గీకరణ జరిగితే దళితుల్లో ఉన్న అన్ని వర్గాల వారికి వారి జనాభా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు దక్కుతాయని తెలిపారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ చేసి దళితులకు న్యాయం చేస్తానని చెప్పారని, మాదిగ సోదరులందరూ బిజెపి పార్టీకి మద్దతుగా నిలవాలని, గొమాస శ్రీనివాస్కి గెలుపు కోసం పని చేయాలని తెలిపారు.బిజెపి మూడోసారి గెలిస్తే రిజర్వేషన్ తొలగిస్తున్నారని, కాంగ్రెస్ తో పాటు ఇతర పార్టీలు విష ప్రచారం చేస్తున్నాయని, నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రిజర్వేషన్లను పెంచి అగ్రవర్ణాలలో ఉన్నటువంటి పేదలకు కూడా రాజ్యాంగ పలాలు అందాలని10% రిజర్వేషన్ కేటాయించారని తెలిపారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం ఒక కుటుంబానికి ఒకటే టికెట్ అని ప్రకటించిన మీరు (కాంగ్రెస్ పార్టీ ) పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఒకే కుటుంబానికి మూడు టికెట్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని స్థానికేతరుడైన గడ్డం వెంకటస్వామి కుటుంబం కబ్జా చేసి 30 సంవత్సరాలుగా రాజకీయంగా దోపిడీ చేశారని ఆరోపించారు. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తుందని రాజ్యాంగాన్ని పరిరక్షిస్తున్నది బిజెపి పార్టీని అని ఆయన తెలిపారు అంబేద్కర్ మహాత్ముడు రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. గతంలో మాదిగల ఆగ్రహంతో సుగుణ కుమారిని బరిలో దింపి పేరు గడించిన వెంకటస్వామిని రెండుసార్లు ఓడగోట్టిన ఘన చరిత్ర మనదని అన్నారు. నేతకాని మాదిగ కులస్తులు ఏకమై గడ్డం కుటుంబాన్ని గద్ద దించి మోడీకి గిఫ్టుగా గుమాస శ్రీనివాసును పంపించారని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘంజాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య, రాష్ట్ర అధ్యక్షులు ఎస్కూరి రాజమల్లు , దుర్గం రాజేష్, దుర్గం నగేష్, జవ్వాజి తిరుపతి దుర్గం ఎల్లయ్య , దుర్గం నర్సయ్య, టేకుమట్ల ప్రభాకర్ కామెర ప్రకాష్, గోళ్ళే రాయమల్లు, జాడి రాజన్న , ఎమ్మార్పీఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శరత్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య, గజ్జ రాజకుమార్, గోగుల మదన్మోహన్, పిప్పాల గంగరాజాం , పోట్టాల నాగరాజు, అంతర్గాం రాజమౌళి, గోమాస భూమయ్య దుర్గం రవీందర్ వినోద్ సల్లూరి, బౌతు రమేష్ , జాడి సరేష్, గోగుల నాగేందర్, వివిధ జిల్లాల, మండలాల అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# నోడౌట్ కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాలనే

మొదటిపేజీ తరువాయి..
ముందుకు వెళ్తున్నట్టు పేర్కొన్నారు. కొందరు పార్టీలో వర్గ విభేదాలు ఉన్నట్టు ఆరోపణలు చేస్తున్నారని, కానీ తమలో ఎలాంటి పొరపొచ్చలు లేవని స్పష్టం చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన పాంచ్ న్యాయ్ మేనిఫెస్టో బిజెపికి మింగుడు పడటం లేదని, ముఖ్యంగా కులగణన జరిగితే తమ ప్రాబల్యం పడిపోతుందనే భయం బిజెపిలో ఏర్పడిందని విమర్శించారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బంగారం, ఇల్లు అన్ని పోతాయని బిజెపి శ్రేణులు ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారని విమర్శించారు. ఈ విషయంపై సుప్రీం న్యాయ విచారణ జరిపించాలని కోరారు. గడిచిన పదేళ్లలో దేశంలో ఉన్న 80 శాతం మంది హిందువులకు బిజెపి తీసుకొచ్చిన ఆర్థిక సామాజిక లాభాలు ఏంటో తేల్చాలని నిలదీశారు. 2010లో జరిగిన జనగణనను బయటపెట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేయటంతో బిజెపి సుప్రీం కోర్టులో స్టే తెచ్చుకున్న మాట వాస్తవం కాదా అని నిలదీశారు. తరతరాలుగా త్యాగాలకు నిదర్శనమైన రాహుల్ గాంధీ కుటుంబాన్ని కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చినప్పుడు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ప్రకటిస్తామన్న మోడీ దేశంలో 80 శాతం ఉన్న హిందువులను ఎందుకు పరిగణలోకి తీసుకోలేదని, అత్యధికంగా ఉన్న హిందూ రైతులపై ఎందుకు మూడు నల్ల చట్టాలు తెచ్చావని ప్రశ్నించారు. ఏకచత్రాధిపత్యం వహిస్తూ నియంతృత్వ పాలన కొనసాగిస్తే ప్రజల ఆగ్రహం తప్పదని సూచించారు. ఇక తల్లి బిడ్డ బంధాన్ని గురించి చులకనగా మాట్లాడిన బండి సంజయ్ లాంటి అభ్యర్థి మనకు అవసరమా అని ప్రశ్నించారు. నేను ఎక్కడ చదువుకున్నానో నా సర్టిఫికెట్లతో సహా నిరూపిస్తా.. నీకు దమ్ముంటే నువ్వు కూడా నీ సర్టిఫికెట్లు తీసుకొని వచ్చి నిరూపించుకో అని బండి సంజయ్ కు సవాల్ చేశారు. అసలు నిన్ను బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి ఎందుకు తొలగించారో తెలపాల్సిన బాధ్యత నీపై ఉందని నిలదీశారు. మాట్లాడితే పన్నెండు కోట్ల నిధులు తెచ్చానని డాంబాకాలు పలకటం కాదని, కనీసం కరీంనగర్ జిల్లాకు 1200 పనులు అయినా తెచ్చావా అని ప్రశ్నించారు. ఇకనైనా దేవుడు ఫోటోతో రాజకీయం చేయకుండా నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. ఉన్నత విద్యావంతుడు, అందరికీ సుపరిచితుడైన వెలిచాల రాజేందర్ ను ఎంపీగా గెలిపించుకుంటే కరీంనగర్ ను అభివృద్ధి పరిచేందుకు మేమందరము సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈనెల 25 నుండి ఎమ్మెల్యేలు కవంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాసరావు నేతృత్వంలో టీం లను ఏర్పాటు చేసి ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు 46 మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అన్ని బూతుల్లోనూ 100% మెజార్టీ తెచ్చుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగాలని, అందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని కోరారు.



## కుప్పకూలిన ఓడెడ్ వంతెన

మొదటిపేజీ తరువాయి..
ఆగస్టు 4న అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అప్పటి మంథని ఎమ్మెల్యే, ప్రస్తుత పెద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధుకర్ ఈ వంతెనకు శంకుస్థాపన చేశారు. బ్రిడ్జి నిర్మాణానికి 47.7 కోట్లు మంజూరు చేశారు. బ్రిడ్జి నిర్మాణంతో దూర భారం తగ్గుతుందని ఇరు జిల్లాల ప్రజలు ఆశించారు.ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలో ప్రజల రాకపోకలు సాగించాలంటే హుజూరాబాద్ లేదా పరకాల మీదుగా చుట్టూ తిరిగి పోవాల్సిన పరిస్థితి ఉంది. బ్రిడ్జినిర్మాణం ప్రారంభించిన కాంట్రాక్టర్ పిల్లర్ల దశ వరకు నిర్మాణం చేసినా నిర్లక్ష్యం గ్రహణం వీడలేదు. నిర్మాణం పనులు నత్త నడకన సాగుతూ ముందుకు వెళ్లలేక పోవడానికి కాంట్రాక్టర్ నిర్లక్ష్యం తో పాటు నిధుల కొరత కూడా వెంటాడుతుందని అంటున్నారు. నిర్లక్ష్యం ఖరీదు 8 ఏళ్లు అయినా పనులు మాత్రం పిల్లర్ల స్థాయిని దాటి ముందుకు సాగలేదు. వంతెన నిర్మాణాన్ని దక్కించుకున్న కాంట్రాక్టర్ గడువు పొడిగిస్తూ జాప్యానికి కారణమయ్యాడు. కనీసం 60 శాతం పనులు కూడా పూర్తి కాకపోవడానికి పాలకుల, అధికారుల నిర్లక్ష్యానికి బ్రిడ్జి నిర్మాణం అద్దం పడుతుంది. మానేరు నదిపై చేపట్టిన వంతెన ఆగమేఘాలపై నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవం కూడా పూర్తి చేసుకున్నది. నత్త నడకన నడుస్తు పిల్లర్ల దశ చేరుకునేసరికి ఏడేళ్లు పట్టింది. పూర్తి కావడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుందో అని ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారు. బ్రిడ్జి నిర్మాణం ఎలా పూర్తవుతుందని సతమతమవుతున్న తరుణంలో బ్రిడ్జి ఒక్కసారిగా నేలకూలి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. బ్రిడ్జి నిర్మాణం అంతుచిక్కని బేతాళ కథలా, తెలుగు సీరియల్ కథలా మారిపోయింది. ఎనిమిదేళ్లుగా ఎవరికి ప్రయోజనం చేకూర్చని మానేరు బ్రిడ్జి నిర్మాణం పనులను బ్రిడ్జి నిర్మాణం పనులను మరో కాంట్రాక్టర్ కు ఇచ్చి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయవలసిన అవసరం ఉంది.

# రాజన్నను దర్శించుకున్న ఐఏఎస్ హనుమంత్ రావు



వేములవాడ, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని మంగళవారం దేవాదాయ శాఖ కమిషనర్ ఎం హనుమంత్ రావు దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం కళ్యాణమండపంలో ఆలయ అర్చకులు ఐఏఎస్ హనుమంత్ రావుకు వేదొక్త ఆశీర్వచనము చేశారు. ఆలయ ఈఓ డి కృష్ణ ప్రసాద్ శేషవస్త్రం కప్పి లడ్డు ప్రసాదం, చిత్రపటం అందజేశారు. వారి వెంట ఆర్డీవో రాజేశ్వర్, ఏఈవోలు సంకపల్లి హరికిషన్, జయకుమారి, బ్రహ్మన్న గారి శ్రీనివాస్, ప్రతాప్ నవీన్ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, తిరుపతిరావు ఆలయ ఇన్స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్, ఎడ్ల శివ సాయి ఉన్నారు.



## ఘనంగా పెద్దూరు శ్రీ రేణుక ఎల్లమ్మ జమదాగ్ని కళ్యాణ మహోత్సవం

**మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది ప్రత్యేక పూజలు**

సిరిసిల్ల, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణం పెద్దూరు గ్రామంలో మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ జమదాగ్ని కళ్యాణ మహోత్సవం, సిద్ధోగం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణలు హజరై, అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర దేవరాజు, గడ్డం నరసయ్య వైద్య శివప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆకునూరి బాలరాజు, ఎల్లె లక్ష్మీనారాయణ, గంభీరావుపేట ప్రశాంత్ గౌడ్, మేన ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఓటు హక్కు వినియోగం అందరి బాధ్యత

**స్వీప్ ఆద్వర్యంలో సఖీ కేంద్రంలో అవగాహన సదస్సు**




సిరిసిల్ల, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి): కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశాల మేరకు సిరిసిల్లలోని సఖీ కేంద్రంలో 'ఐ ఓటు ఫర్ ష్యూర్' ఓటు హక్కు నా బాధ్యత' పై దివ్యాంగులకు అవగాహన కల్పించారు. అనంతరం అధికారులు ఓటరు హెల్ప్ లైన్, సాక్షం యాప్, పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, హోం ఓటింగ్ సదుపాయంపై వివరించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి, అడిషనల్ డీఆర్డీఓ గొట్టె శ్రీనివాస్, డీడబ్ల్యూఓ లక్ష్మీ రాజం, పలువురు దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ప్రత్యేక పూజలు చేసిన అర్చకులు**
**తీర్థప్రసాదాలు స్వీకరించిన భక్తులు**

జమ్మికుంట, ఏప్రిల్ 23(ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్ లో గల పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం హనుమాన్ చిన్న జయంతి ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సముద్రాల ప్రసాదాచార్యుల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామికి విశేష అలంకరణ చేసి ఉదయం నుండి ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిపించినట్లు అర్చకులు ప్రసాదాచార్యులు తెలిపారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీక రించార ని తెలిపారు. . ఏ ర్పాట ్లన్ని ఆలయ కమిటీ ఆ ధ్ వర ్యంలో ఘ న ంగా చేశారని ఆ యన తెలిపారు.



# చేనేతల కష్టాలు వింటే గుండె బరువెక్కుతుంది

- కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టండి
- చేనేతల వస్త్రాలు ప్రభుత్వం కొనుగోలు చెయ్యాలి
- నేతన్నలను పట్టించుకోని కాంగ్రెస్ కి సిగ్గుండాలి
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



తజమ్మికుంట, ఏప్రిల్23( ప్రజా జ్యోతి): చేనేతల పరిస్థితి చూస్తే మనసు చెల్లించిపోతుందని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని చేనేత సొసైటీని సందర్శించిన పాడి కౌశిక్ రెడ్డిమాట్లాడారు. ఒక్క జమ్మికుంట చేనేత సొసైటీ లొనే సుమారు 80 లక్షల స్టాక్ మిగిలి ఉందని దీంతోపాటు హుజరాబాద్ నియోజకవర్గం లో అన్ని సొసైటీలను కలుపుకొని సుమారు 6 కోట్ల స్టాకు కొనుగోలు చేయకుండా మిగిలి ఉందని అన్నారు... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 15 కోట్ల వరకు స్టాక్ ఉందని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జిల్లాలోని చేనేతల వస్త్రాలు మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేనేత కార్మికులకు అండగా ఉండి వారి ఉత్పత్తి చేసిన స్టాక్ మొత్తం కొనుగోలు చేసి వారి జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. చేనేత కార్మికులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబానికి ఐదు లక్షల బీమా కూడా కేసీఆర్ పాలనలో ఇచ్చారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో చేనేత కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చేనేత కార్మికులను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. చేనేత కు సంబంధించిన మంత్రికి కూడా కనీసానికి వారి బాధల పట్ల అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి వారికి ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. చేనేతలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో జిల్లాలోని చేనేతలంతా కర్రు కాల్చి వాతపెట్టాలని అన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికులు తయారుచేసిన వస్తువులని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయాలని లేని యెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వర్ రావు తోపాటు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు

# అంజన్న సేవలో దేవాదాయ కమిషనర్

**హనుమంతరావు**
**చిన్న హనుమాన్ జయంతికి అన్ని ఏర్పాట్లు**
**భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకుంటున్నారు**





మల్యాల, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు ఆంజనేయస్వామిని మంగళవారం దేవాదాయ, శాఖ,సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు దర్శించుకున్నారు. ఆలయ వేద పండితులు అర్చకులు అధికారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు. దర్శనానంతరం కమిషనర్ మాట్లాడుతూ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాలు బ్రహ్మాండంగా జరుగుతున్నాయని,భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జిల్లా అధికారులు కల్పించడం జరిగిందని తెలిపారు.చలువ పందిళ్ళు,త్రాగు నీరు,షవర్లు, టాయ్ లెట్స్,పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారని.ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి వేములవాడ డిప్యూటీ కమీషనర్ కృష్ణ ప్రసాద్ ను నియమించామని,ఆయన గత మూడు రోజుల నుండి మకాం వేసి అన్నీ పనులను పర్యవేక్షిస్తున్నారు తెలిపారు.కాలినడకన వచ్చే భక్తులకు చలి వెంద్రాలు ఏర్పాటుచేశారు తెలిపారు.వచ్చే జూన్ మొదటి వారంలో పెద్ద హనుమాన్ జయంతి నీ నిర్వహించడానికి సమాయత్తం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్,ఆలయ ఈఓ చంద్ర శేఖర్,డిప్యూటీ కమీషనర్ కృష్ణ ప్రసాద్,వివిధ శాఖల జిల్లా అధికారులు, దేవాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# రైతు రాజ్యమంటే రైతుల నోట్లో మట్టికొట్టడమేనా

**కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి**
**బోయినపల్లి వినోద్ కుమార్**
**కాంగ్రెస్ హామీలు నీటిమూటలే**
**మానకొండూర్ మండలం ముంజంపల్లిలో**
**ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన**
**ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం రైతులను ఇబ్బందులు పెడుతోంది**
**కొనుగోళ్లు ఇంకెన్నడూ చేస్తారు**
**రెండు లక్షల రైతు రుణమాఫీ ఏమైంది**
**ప్రభుత్వం రైతులను కల్లాల్లో కన్నీళ్లు పెట్టిస్తోంది**
**కౌలు రైతుల బ్రతుకులు దుర్భరంగా మారాయి**

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో: మార్పు తెస్తాం...అందరిని ఉద్దరిస్తాం.. రైతు రాజ్యం తెస్తాం..రైతుల బాధలు తీరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు వట్టి నీటిమూటలుగా మారిపోతున్నాయని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం మానకొండూర్ మండలం ముంజంపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన అనంతరం బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం కొనడంతో పాటు క్వింటాలుకు రూ.500ల భోనస్ ఇస్తామని నమ్మబలికి ఇప్పుడు తీరా అధికారంలోకి వచ్చాక వచ్చే పంట నుంచి భోనస్ అనడమేంటని సీఎం రేవంత్ రెడ్డి మాటలు చూస్తుంటే గాలిమాటలే అన్నట్టుగా ఉందన్నారు. భోనస్ పైసలు దేవుడెరుగు కానీ ఉన్న ధాన్యమే కొంటలేరని...కొనుగోలు కేంద్రాల్లో గొనె సంచులు అందుబాటులో లేవని...ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదన్నారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని ఇప్పుడు ఆగస్టు 15లోగా చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఒట్లు వేస్తున్నారని అన్నారు. కౌలు రైతులకు రూ.12వేల సాయం చేస్తామని నోరుమెదపడం లేదన్నారు. యాసంగి పంటలకు సాగునీళ్లు ఇవ్వకపోవడంతో పంటలు ఎండి కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు.ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ళకు వేగవంతంగా పూర్తి చేయాలని..ఇప్పటికే అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి పోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు,జడ్పీటీసి శేఖర్ గౌడ్, తదితరులు ఉన్నారు.





## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

కథలాపూర్, ఏప్రిల్ 23(ప్రజాజ్యోతి): మండలవ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుండి సుప్రభాత సేవ, హనుమాన్ మూలమూర్తి అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సామూహిక హోమాలు, పూర్ణహుతి నిర్వహించారు. అనంతరం వివిధ గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## ఉచిత బస్సు కింద పడ్డ భక్తుడు నుజ్జు అయిన కాళ్ళు



మల్యాల, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) చిన్నహనుమాన్ జయంతి సందర్భంగా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చిన భక్తుడు మంగళవారం ప్రమాదానికి గురయ్యాడు.వరంగల్ జిల్లా నెక్కొండ కు చెందిన లక్ష్మణ్ (55) కుటుంబంతో కలిసి దిగువ కొండగట్టు నుండి గుట్ట పైకి ఏర్పాటు చేసిన ఉచిత బస్సు చక్రాల కింద పడడంతో రెండు కాళ్లు నుజ్జునుజ్జు అయ్యాయి.ప్రమాదానికి గురైన భక్తుడిని చికిత్స నిమిత్తం 108 లో కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సందర్శించిన హుజురాబాద్ ఏసిపి



జమ్మికుంట, ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్రం లో త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను హుజురాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జీ పరిశీలించారు. ఇల్లందకుంట మండల పరిధిలో జమ్మికుంట రూరల్ సిఐ కె కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్ లతో కలిసి సమస్యాత్మకమైన గ్రామాలైన మాల్యాల,సిరిసేడు, ఇల్లందకుంట గ్రామాలలో ఎన్నికల నియమావళి లో భాగంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపి శ్రీనివాస్ జి మాట్లాడుతూ ప్రజలు ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.. ఎవరు భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నికలు సక్రమంగా నిర్వహించడానికి సహకరించాలని కోరారు.. పోలింగ్ కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం, ఫర్నిచర్స్, కరెంట్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు తమకు సమాచారం అందించాలని బూత్ స్థాయి అధికారులకు ఆదేశించారు... అనంతరం సిరిసేడు గ్రామ శివారులో ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ని సందర్శించి అధికారులకు సలహాలు సూచనలు ఇచ్చారు..ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,బూత్ స్థాయి అధికారులకు తదితరులు పాల్గొన్నారు




# కొండగట్టు పుణ్యక్షేత్రంలో చిన్న హనుమాన్ జయంతి

**దారులన్నీ అంజన్న కొండగట్టువైపే**
**రామ హనుమ నామస్మరణలతో మాగి మోగిన అంజన్న క్షేత్రం**
**కాషాయం ఏమైనా అంజన్న క్షేత్రం**

మల్యాల, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) చైత్ర శుద్ధ పౌర్ణమి పురస్కరించుకుని హనుమంతుని జన్మోత్సవం మంగళవారం తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయ క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. కోరికలు తీర్చ కొంగు బంగారమైన ఆంజనేయ స్వామికి ముడుపు కట్టి భక్తితో మండల 41 రోజులు,అర్ధ మండల 21 రోజులు,పావు మండల 11 రోజుల దీక్షలు తీసుకున్న స్వాములు భక్తితో తమ శక్తి కొద్ది కొలిచి దీక్షా నియమాలు పాటించి స్వాములు భక్తులు ఆంధ్ర ప్రదేశ్,మహారాష్ట్ర,కర్ణాటక,చత్తీస్ గడ్ రాష్ట్రంలోని నలు మూలల నుంచి వేల సంఖ్యలో పాదయాత్రతో వాహనాలలో ఆదివారం సాయంత్రం వరకే చేరుకొని కొండపై సేదతీరి మంగళవారం వేకువ జాము నుంచి స్వామివారిని దర్శించుకోవడానికి క్యూలైన్లలో బారులు తీరారు. హనుమాన్ దీక్ష స్వాములు భారీగా కొండగట్టుకు తరలి రావడంతో కొండంత కాషాయ వర్ణంగా మారింది,మాలవిరమణ చేసి, కేశఖండనము చేసుకొని, కోనేటిలో పుణ్య స్నానా ఆచరించి,ముడుపులు చెల్లించుకుని స్వామివారిని దర్శించుకుని సాయంత్రం తిరుగు ప్రయాణమయ్యారు. సుమారుగా 3 లక్షల లడ్డూలను భక్తులకు సిద్ధం చేశామని ఇప్పటివరకు లక్షకు పైగా లడ్డు,17 క్వింటాలకు పైగా పులిహోర ప్రసాదాలను భక్తులకు స్వామివారి ప్రసాదాలను స్వీకరించాలని తెలిపారు.

**కట్టు తిట్టమైన భద్రత ఏర్పాట్లు జిల్లా ఎస్పీ**

చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ సంప్రీత్సింగ్ మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకునే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామని డీఎస్పీ సీఐ ఎస్ఐలు పోలీస్ సిబ్బంది సుమారు 1000 మందితో బందోబస్తు నిర్వహిస్తూ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని తెలిపారు. ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యం స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు పాల్గొన్నారు.







# పోలీస్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**
**రానున్న వర్షాకాలం దృష్ట్యా హోమ్ గార్డ్స్ కి రెయిన్ కోట్స్ అందజేత**

సిరిసిల్ల, ఏప్రిల్ 23, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. ఈ సందర్భంగా రానున్న వర్షాకాల సమయంలో విధినిర్వహణలో భాగంగా ధరించడానికి హోంగార్డ్స్ సిబ్బందికి జిల్లా పోలీస్ కార్యాలయంలో రెయిన్ కోట్స్ అందజేశారు. ఎస్పీ మాట్లాడుతూ హోమ్ గార్డ్స్ సిబ్బందికి మునుపెన్నడు లేనివిధంగా



స్వెట్టర్స్,యూనిఫామ్, షూ, రాయితితో కూడిన హెల్త్ కార్డ్స్ తో పాటుగా ట్రాఫిక్ డ్యూటీ లు నిర్వహించే సిబ్బందికి కూలింగ్ గ్లాసెస్, వాటర్ బాటిల్స్ అందజేయడం జరిగిందని, రానున్న వర్షాకాలం దృష్ట్యా జిల్లాలో ఉన్న హోం గర్డ్స్ సిబ్బంది కి రెయిన్ కోట్స్ అందజేయడం జరిగిందన్నారు. నిరంతరం ఎండనకా, వాననకా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి అత్యవసర సమయాలలో ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని, అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని ట్రాఫిక్ డ్యూటీ నిర్వహించే సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో పని చేస్తున్న గార్డ్స్ అన్ని రకాల వసతులు కల్పిస్తూ అండగా నిలుస్తూన్న జిల్లా ఎస్పీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, హోమ్ గార్డ్ ఆర్ఐ రమేష్, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, హోమ్ గార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలను సాచించేది నరేంద్ర మోడీ

**తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది బండి సంజయ్**

జమ్మికుంట, ఏప్రిల్ 23( ప్రజా జ్యోతి): జమ్మికుంట పట్టణంలోని స్థానిక సువర్ణ ఫంక్షన్ హాల్ లో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ హుజరాబాద్ నియోజక వర్గాల ఓ బి సి మోర్చా ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేంద్ర గౌడ్ మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో ఒక మంచి పేరు తెచ్చిన వ్యక్తి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని, వారి ఆశయాలతో ముందుకు నడుస్తూ తెలంగాణలో బిజెపిని ముందుకు నడిపిన వ్యక్తి బండి సంజయ్ కుమార్ అని తనని కరీంనగర్ పార్లమెంట్ నుండి రెండోసారి పోటీ చేయడం ఈ ప్రాంతం అదృష్టమని బండి సంజయ్ కి ఓటు వేసి బలపరిస్తే తెలంగాణ రాష్ట్రం తో అభివృద్ధి పథంలో నడుపుతారని వారు అన్నారు..తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ పార్లమెంట్ లోనే ప్రధానమంత్రి





విశ్వకర్మ యోజన శిక్షణ తరగతులు ప్రారంభమై పేద ప్రజలకు ఉపాధి కల్పిస్తూ ఉన్నారని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందం దివాకర్ అన్నారు...కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అగ్రవర్ణాల అభ్యర్థులకు దీటుగా బీసీ అభ్యర్థి అయిన బండి సంజయ్ కుమార్ ని రెండోసారి ఎంపీగా గెలిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో తుళ్ళ వీరేందర్ గౌడ్, నందం దివాకర్, గంగడి కృష్ణారెడ్డి, భోగ విజయభాస్కర్, భాషాపతుల సుధారాణి, ఆకుల రాజేందర్, దూలం కళ్యాణ్ గౌడ్, బొమ్మగాని సతీష్ గౌడ్, అమరిశెట్టి రాజు, రావుల వేణు, ఇంగ్లీష్ ప్రభాకర్, దుబాల శ్రీనివాస్, నరసింహ రాజు, పుప్పాల రఘు, బింగి కరుణాకర్, జంపాల సంతోష్, కైలాసకోటి గణేష్, బూరుగుపల్లి రాము, దొంతరవీల రమేష్ యాదవ్, గంట సంపత్ కుమార్, అనేక మంది బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుక

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణంలో మంగళవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు.స్థానిక ఓంకారేశ్వర దేవాలయంలో గల హనుమాన్ విగ్రహానికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలుజరిపారు. మెట్ పల్లి పట్టణ ఆర్య వైశ్య సంఘం



అధ్యక్షులు మైలారపు రాంబాబు, కార్యదర్శి ఎల్మి రవి, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్, చిట్టి మిల్లి శ్రీనివాస్, జొన్న శ్రీనివాస్, ఆమెటి సందీప్, ఎలగందుల సంతోష్, రాగల సాయి, నరేంద్ర, రవి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ కుటుంబాన్ని ఆదుకోవాలి

**ప్రజా సంఘాల డిమాండ్**



మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : వడదెబ్బతో మృతి చెందిన ఉపాధి హామీ కూలి అక్కపాక లక్ష్మి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంథని మండలం విలోచవరం గ్రామానికి చెందిన అక్కపాక లక్ష్మి ఉపాధి హామీ పని ప్రదేశంలో మంగళవారం వడదెబ్బతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ప్రజాసంఘాల నాయకులు సంఘటనా స్థలాన్ని చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ పని ప్రదేశంలో టెంట్ వేసి కనీస సౌకర్యాలు కల్పించాలని పలు మార్లు అధికారులకు విన్నవించినప్పటికి ఉపాధి హామీ అధికారులు నిర్లక్ష్యం వ్యవహరించడంవల్లనే సంఘటన జరిగిందన్నారు. చనిపోయిన లక్ష్మి కుటుంబానికి 15 లక్షల ఎక్స్గ్రేషియా ప్రభుత్వం నుండి అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఉపాధి హామీ పథకం నుండి వచ్చే సహాయాన్ని వారం రోజుల్లోనే అందించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీలకు ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోరంకల సురేష్ లు ఉన్నారు.

## బాలికల సంరక్షణ పథకం ద్వారా మ్యూచువల్ పండ్ కు బ్రేక్

**జిల్లా కలెక్టర్ కు లేఖ వ్రాసిన 35 వార్డ్ కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ**



జగిత్యాల టౌన్, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి): 2005 సంవత్సరంలో అపట్టి ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయంలో ప్రభుత్వం ఆడపిల్లల సంరక్షణ కొరకు బాలిక సంరక్షణ పథకాన్ని ప్రవేశపెట్టి ఒక్క ఆడపిల్ల ఉన్న వారికి ఆడపిల్ల పేరు మీద ఒక లక్ష రూపాయలు 18 సంవత్సరాలు నిండినవారికి ఇవ్వాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఇద్దరు ఆడ పిల్లల ఉంటే 18 సంవత్సరాలు నిండిన తర్వాత 30 వేల రూపాయలు వచ్చే విధంగా బాండ్లను ఇవ్వడం జరిగిందని ఈ డబ్బులు పిల్లల పెళ్ళిళ్లకు చదువుల కొరకు ఇవ్వగా ఇప్పుడు కొంత మంది పిల్లల బాండ్ల మెచ్యూరిటి పూర్తి అయిన కూడ డబ్బులు ఇవ్వడం లేదని ఈ బాండ్లు కూడ ఆడపిల్లల పేర్ల మీద ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఈ డబ్బుల కొరకు తల్లిదండ్రులు ఐసిడిఎస్ ఆఫీస్ ఎల్ఐసి ఆఫీస్ చుట్టూ ఎన్ని సార్లు తిరిగిన ఎటువంటి ప్రయోజనం లేదని వాపోతున్నారు. బాధితులు ఎన్ని సార్లు తిరిగిన మేము డబ్బులు ఇవ్వలేమని ఐసీడీఎస్ ఆఫీస్ మరియు ఎల్ఐసి ఆఫీస్ వారు చెప్పడంతో తల్లిదండ్రులు చాల ఇబ్బంది పడుతున్నారని డబ్బులు ఎందుకు రావడం లేదని అధికారులను అడిగితే ప్రభుత్వం ఎల్ఐసి వారికి చెల్లించాల్సిన రూపాయలు చెల్లించకపోవడం వల్ల అని అధికారులు అంటున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి ఎల్ఐసి వారికి డబ్బులు అందే విధంగా ప్రభుత్వానికి లేఖ రాసి తల్లితండ్రుల ఆందోళన తీర్చగలరని తల్లిదండ్రుల అందరి పక్షనా 35 వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్ కు లేఖ ద్వారా విన్నవించారు.

# త్రాగు నీరు లీకేజీ - రోగాల ప్యాకేజీ

**అపరిశుభ్రమవుతున్న మంచినీరు**
**పట్టించుకోని పాలకులు, అధికారులు**
**కలుషిత నీరు తాగి రోగాల బారిన ప్రజలు**

కొడిమ్యాల, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి): పల్లెలు, పట్టణాలని తేడా లేకుండా కలుషితమైన తాగునీరే సరఫరా అవుతుంది. ఇందులో ప్రధానంగా అధికారుల నిర్లక్ష్యం, పాలకుల పట్టింపులేని తనంతో ఈ సమస్య ఉత్పనమవుతుంది. పైప్ లైన్ల లీకేజీలు, గేటు వాల్వ్ల వద్ద నీటి వనరులు మురికిగా మారుతున్నాయి. ఈ నీరు తాగి ప్రజలు జ్వరాలు, విరోచనాలు తదితర రోగాల భారిన పడుతున్నారు. తాజాగా మండల కేంద్రంలోని కొడిమ్యాల నుండి నాచుపల్లి వెళ్లే నూతన బ్రిడ్జి వద్ద స్థానికులకు తాగు నీరందించే పైప్ లైన్ కొద్ది రోజులుగా లీకై మురికినీటితో కలివడం వల్ల నీరంతా కలుషితమవుతుంది. దీని ద్వారానే గ్రామంలోని ఎస్సీ కాలానికి తాగునీటి ట్యాంకులకు నీరు సరఫరా అవుతోంది. ఈ లీకేజీ ద్వారా పక్కనే ఉన్న మురికి వాగునీరు తాగునీటిలో చేరుతుందని దీని ద్వారా ప్రజలు రోగాలపాలయ్యే అవకాశాలున్నాయని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అపరిశుభ్రమవుతున్న మంచినీరు**

మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా మంచినీరు సరఫరా చేసే పైప్ లైన్లు తరచూ లీకేజీ అవుతున్నప్పటికీ అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. మంచినీటి సరఫరాపై నిరంతరం నిఘా ఉంచాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతోనే ప్రజలు మంచినీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. కలుషిత నీటిని తాగి ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నప్పటికీ ఈ సమస్యకు ఇప్పట్లో పరిష్కారం లభించడం లేదన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా సంబంధిత పాలకులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

**లీకేజీ వల్ల త్రాగునీటి లో మురికి నీరు**

**పెంట అశోక్, స్థానికుడు**





గ్రామంలో పైపుల లీకేజీ వల్ల మంచి నీటిలో మురికి నీరు చేరి అనారోగ్యం పాలయ్యే అవకాశాలున్నాయి. వేసవిలో నీరు ఇలా వృధా అయితే తాగునీటి సమస్య ఏర్పడే ప్రమాదముంది. ఎన్నో రోజులుగా సమస్య ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇకనైనా గ్రామ పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు స్పందించి సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజలను రోగాల బారి నుండి కాపాడాలి.

# ఎక్లాస్ పూర్ చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన మంథని ఆర్డీఓ





మంథని రూరల్, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) : మంథని మండలం ఎగ్లాస్పూర్ శివారులోని అంతర్ జిల్లా చెక్పోస్టును అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మంథని ఆర్డీఓ హనుమానాయాక్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో బాగంగా ఏర్పాటు చేసిన జిల్లా సరిహద్దు చెక్ పోస్టు లో నియమించిన సిబ్బంది విధులలో అశ్రద్ధ వహిస్తే నిభందనల ప్రకారం చర్యలు తప్పవన్నారు. ప్రతీ 8 గంటలకు ఒక టీం చొప్పున మూడు టీంలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆ టీంలలో ఒక మేజిస్ట్రేట్ స్థాయి అధికారి, ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు పోలీసు కానిస్టేబుల్ లను, ఒక ఫారెస్ట్, ఒక అబ్కారి పోలీసు కానిస్టేబుల్ లను షిఫ్టుల వారిగా నియమించామన్నారు. భద్రతా నిమిత్తమై ప్రతీ చెక్ పోస్ట్ లో సి.సి. టి.వి. కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు. చెక్ పోస్ట్ వద్ద త్రాగు నీటి సదుపాయం, కూలర్ ల ఏర్పాటు ను పరిశీలించారు. చెక్ పోస్ట్ సిబ్బంది జిల్లా సరిహద్దు నుండి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, రూ. 50 వేల నగదు కంటే ఎక్కువగా ఉంటె సీజ్ చేయాలని, సీజ్ చేసిన నగదుకు రసీదు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. రూ. 10 లక్షల నగదు కంటే ఎక్కువ నగదు లభ్యమైతె ఆదాయ పన్ను శాఖకు నగదు ను అందజేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సీజ్ చేసిన నగదుకు తగు ఆధారాలు, రసీదులు చూపినచో నిభంధనల క్రమము నగదును రిలీజ్ చేస్తామని తెలిపారు. లిక్కరు అక్రమ రవాణా చేస్తే వెంటనే సీజ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## నివేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

జమ్మికుంట,ఏప్రిల్23( ప్రజా జ్యోతి): ఇటీవల అమెరికాలోని ఫినిక్స్ ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ముక్క కృష్ణమూర్తి మనవడు నివేష్ కుటుంబాన్ని సోమవారం రాత్రి హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి మృతి చెందిన నివేష్ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.నివేష్ ప్రమాదానికి సంబంధించిన వివరాలు కృష్ణమూర్తి కుటుంబాన్ని అడిగి తెలుసుకున్నారు. నివేష్ తల్లిదండ్రులు ముక్క నవీన్ స్వాతిలను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక - శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్, ఎంపీపీ రాణి - సురేందర్ రెడ్డి, జడ్పిటిసి బక్కారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొండల్ రెడ్డి, కౌన్సిలర్లు ఎంపీటీసీలు ఉన్నారు.



## సూర్య గ్లోబల్ స్కూల్ లో అలరించిన వార్షికోత్సవ వేడుకలు



జగిత్యాల టౌన్, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) : విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవచేసే స్థాయికి ఎదిగి తల్లితండ్రులు, గురువులకు పేరు తీసుకురావాలని ట్రస్మా జగిత్యాల జిల్లా అధ్యక్షులు సూర్య గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ బోయినిపెల్లి శ్రీధర్ రావు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం సూర్య గ్లోబల్ స్కూల్ లో "సూర్య షైనింగ్ మూమెంట్స్2024" (కల్చరల్ మీట్) నిర్వహించిన కార్యక్రమం ఆద్యంతం విద్యార్థుల కేరింతలతో అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి శ్రీధర్ రావు, డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్ రావు, మౌనికా రావులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బోయినిపెల్లి శ్రీధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు నేటి సమాజంలో సెల్ ఫోన్, టీవీలకు బానిస కాకుండా, తల్లిదండ్రులు చెప్పిన మాటలు వింటూ, గురువులు చూపిన దారిలో నడుస్తూ, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నేటి పోటీ ప్రపంచంలో పిల్లలకు సరైన శిక్షణ ఇస్తూ, సత్ఫలితాలు వచ్చే విధంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. అదేవిధంగా స్పోర్ట్స్ లో అకడెమిక్స్ లో, ఇతరత్రా కరిక్యులర్ ఆక్టివిటీస్ లో మన సూర్య పిల్లలు భయం లేకుండా ముందుండడం చాలా అభినందనీయమన్నారు. ఇందులో ముఖ్యంగా శివతాండవం, బాల రామాయణం, అమ్మ గొప్పతనం తెలిపే నాటిక, రైతులు, సైనికుల గొప్పతనాన్ని చూపిస్తూ చేయబడిన డాన్స్ లు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఇందులో డైరెక్టర్లు, బోయినిపెల్లి శ్రీధర్ రావు-రజిత, బియ్యాల హరిచరణ్ రావు, జువ్వాడి మౌనికాహరిచరణ్ రావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైభవంగా రాములోరి కళ్యాణం



కోరుట్ల ఏప్రిల్ 23 ప్రజాజ్యోతి: హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని సత్య అభయాంజనేయ స్వామి దేవాలయం లో సీతరాముల కల్యాణన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం ప్రకాశం రోడ్డు లోని సత్య అభయాంజనేయ స్వామి దేవాలయంలో పట్టణ పురోహితులు పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో సీతారామ కళ్యాణం మరియు ఆంజనేయస్వామికి 11,111 వడలతో అర్చన వైభవంగ నిర్వహించారు. ఉదయం నుండే స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు మరియు అభిషేకాలను చేశారు. ఈ హనుమాన్ జయంతి వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్తిని అనిల్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ జువాడి నరసింహారావు కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ నాయకులు ఆడెపు మధు కస్తూరి రమేష్ ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



కోరుట్ల ఏప్రిల్ 23 ప్రజా జ్యోతి: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని అన్ని హనుమాన్ దేవాలయాలలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం మరియు పౌర్ణమి కావడంతో పెద్ద ఎత్తున భక్తులు హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. పట్టణంలోని మహదేవ స్వామి దేవాలయంలో, మెయిన్ రోడ్డు లోని హనుమాన్ దేవాలయంలో, జవహర్ రోడ్డు లోని హనుమాన్ దేవాలయంలో, పెద్ద ఎత్తున ఉదయం నుండే అర్చనలు అభిషేకాలను నిర్వహించారు. దేవాలయాలలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలంగాణ రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్తిని అనిల్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింహారావు నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి మంగళవారం 11 నామినేషన్లు దాఖలు



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ –23: 02– పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానానికి మంగళవారం 11 నామినేషన్లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులుగా దూడ మహిపాల్ (రెండవ సెట్) , తాళ్లపల్లి నరేష్ , రాచర్ల రాజేశం, ఇరికిల్ల రాజేష్, కట్కూరి సందీప్ (రెండవ సెట్) , సోల్లు రంజిత్ , యువతరం పార్టీ అభ్యర్థిగా చిలుక ఆనంద్, పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా (డెమోక్రటిక్) అభ్యర్థిగా మోతె నరేష్ (రెండవ సెట్), అలియన్స్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫామ్స్ పార్టీ అభ్యర్థిగా అంబోజు సుమలత, బి.ఎస్.పి పార్టీ అభ్యర్థిగా ఇరుకుల్ల రాజు నర్సయ్య , సోషలిస్ట్ పార్టీ (ఇండియా) అభ్యర్థిగా ములకల కనకయ్య తలా ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని, ఇప్పటి వరకు ఐదు రోజులు కలుపుకొని ముప్పై మూడు మంది అభ్యర్థులు 42 సెట్ల నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలి

**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ బసంత్ నగర్, గొలీవాడ లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ – 23: భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పాలకుర్తి మండలంలోని బసంత్ నగర్, అంతర్గాం మండలంలోని గోలివాడ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం నిర్దేశిత తేమ శాతం వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకే ఉంటుందని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని,నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# 24 గంటల పాటు షిఫ్టుల వారీగా సర్వేలెన్సు విధులు నిర్వహించాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిబంధనలను పాటించాలి**

**ఎల్లంపల్లి, వేంనూరు చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్**




పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), ఏప్రిల్ –23: చెక్ పోస్ట్ వద్ద అధికారులు 24 గంటల పాటు అప్రమత్తంగా షిఫ్టుల వారీగా విధులు నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు.మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి, పాలకుర్తి మండలంలోని వేంనూరు వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, చెక్ పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు 24 గంటలు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని, 24 గంటల పాటు చెక్ పోస్ట్ వద్ద షిఫ్టుల విధానంలో అధికారులు విధులు నిర్వహించాలని, పోలీస్ అధికారులు, సర్వేలైన్స్ బృందాలు సమన్వయంతో చెక్ పోస్ట్ వద్ద పకడ్బందిగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రతి వాహనాన్ని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పై అధికారులు తనిఖీ చేసే సమయంలో రికార్డులు చూపించాలని, పకడ్బందిగా రికార్డ్ నిర్వహణ చేయాలని అన్నారు. చెక్ పోస్ట్ వద్ద తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, జప్తు చేసిన నగదును రిజిస్టర్ లో నమోదు చేసి సంబంధిత వ్యక్తులకు రసీదు తప్పనిసరిగా అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట అంతర్గం, పాలకుర్తి తహసిల్దార్లు, ఎంపిడీఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తాం

**రాష్ట్ర దేవాదాయ, సమాచార పౌర సంబంధాల కమీషనర్ ఎం. హనుమంతరావు**





జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 23 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలో గోదావరి నదీ పుణ్య క్షేత్రములో గల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని దేవాదాయ, సమాచార పౌర సంబంధాల కమిషనర్ ఎం. హనుమంతరావు అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ సందర్శన, దర్శనం కోసం రావడం జరిగిందని ఆయన తెలిపారు. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలోని ధర్మపురి పుణ్యక్షేత్రం దర్శనానికి భక్తులు రావడం జరుగుతుందని తెలిపారు. దేవాలయంలో రానున్న కాలంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం నిత్యాన్నదానంలో భక్తులతో కలిసి భోజనం చేశారు. ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పలు సమస్యలపై అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీనివాస్, తహశీల్దార్ కృష్ణ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# భర్తీ పూర్ లో అంగరంగ వైభవంగా అంజన్న జయంతి

**వేడుకల్లో భారీ ఎత్తున పాల్గొన్న నవ యువకులు**

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 23 ( ప్రజా జ్యోతి) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం భర్తీ పూర్ గ్రామంలో మంగళవారం గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అంజన్న జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా అతి పురాతన కాలం నుండి వస్తున్న ఆచారం ఉట్టి అందుకోవడం ఈ ఉట్టిని నవ యువకులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా భోలేనాథ్ కర్బల్ సేవా సంస్థ వ్యవస్థాపకుడు మోహన్ యోగి మాట్లాడుతూ మానవులందరూ ఐక్యతతో కలిసిమెలిసి ఉండాలని అనురాగాలను పంచుకోవాలని, భగవంతుని పట్ల శ్రద్ధ శక్తులు వహించి భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా ఆయన భక్తులను కోరారు. అనంతరం ఆయా గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భోలేనాథ్ కర్బల్ సేవా సంస్థ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, నవ యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఊరురా ఘనంగా అంజన్న జయంతి వేడుకలు

**శ్రీ రాముడు ఆంజనేయ స్వామిని ప్రత్యేకంగా సత్కరించిన అపూర్వమైన రోజు చైత్ర పౌర్ణమి**



మంథని, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) : మంథని లోని ఊరూరా వాడవాడల్లో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లేని ఊరు అంటూ ఉండదు. అన్ని దేవాలయాల్లోనూ శ్రీ ఆంజనేయ స్వామిని అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంథని పట్టణంలోని అన్ని వీధుల్లోనూ గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాల్లో భక్తులు అంజనం దర్శించుకున్నారు. అనాధిగా పురాతనమైన తమ్మి చెరువు కట్ట, పెంజేరు కట్ట, రావుల చెరువు కట్ట, వాగు గడ్డ,గంగాపురి అలాగే బోయినపేట గ్రామంలో గల అతి పురాతనమైన శ్రీ బలవీర హనుమాన్ దేవాలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. అనంతరం బుధవారం అన్ని దేవాలయాలను అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. చైత్ర పూర్ణిమను హనుమాన్ విజయోత్సవం అంటారు. పరాశర సంహితను అనుసరించి హనుమంతుడు అవతరించింది వైశాఖ బహుళ దశమి నాడు అని పరాశర మహర్షి చెప్పారు. శ్రీ రాముడు సీతామాతతో కలిసి అయోధ్యను చేరుకున్నాక, లంకలో రావణునిపై విజయానికి కారణం హనుమయేనని రాముడు ప్రకటించి, చైత్ర పూర్ణిమను హనుమాన్ విజయోత్సవంగా నిర్ణయించారు. అదేగాక ఇంకో కథనం కూడా ఉంది. చైత్రపూర్ణిమ నాడు ఆంజనేయస్వామి అసురసంహారం చేయడం మూలంగా దీన్ని ఘనంగా, హనుమాన్ విజయోత్సవంగా జరుపుతారు. ఈ చైత్ర పూర్ణిమ నుంచి వైశాఖ బహుళ దశమి వరకు 40 రోజుల పాటు హనుమాన్ మండల దీక్షను భక్తులు చేపడతారు. కఠిన బ్రహ్మచర్యం మొదలైన నియమాలు పెట్టుకుని, నిత్యం ఆంజనేయ స్వామిని ప్రార్థిస్తారు. అంత కఠిన నియమాలు పాటించకున్నా, మనం కూడా నిష్ఠగా ఈ మండలం రోజులు నిష్ఠగా ఒక్కసారి లేదా 5 సార్లు చాలీసా పారాయణ చేసుకోవాలి. కలియుగంలో ప్రతి మానవునికి ఇది అత్యవసరం. ఎందుకంటే హిందూ సమాజంలో జాడ్యం, బద్ధకం, నిర్లిప్తత, తమస్సు మొదలైన గుణాలు పెరిగిపోతున్నాయి. అవన్నీ వదలాలంటే, తప్పకుండా ఆంజనేయ స్వామి వారిని వేడుకోవాలి. అప్పుడే హిందువుల్లో చైతన్యం ఉట్టిపడుతుంది, జడత్వం నశిస్తుంది. కనుక సనాతన ధర్మ పునర్ వైభవం, భారతదేశ సంరక్షణ, ప్రపంచ శాంతి అనేవి సంకల్పాలుగా చేసుకుని, మనం కూడా ఈ 40 రోజుల పాటు ఇంట్లోనే హనుమాన్ చాలీసా పారాయణ చేసుకోవడం ఎంతో శ్రేయస్కారం. మన కోసం చేసిన పూజ కంటే, పదిమంది మేలు కోరి చేసేది మరింత ఫలితం ఇవ్వడమే కాదు మనకు శీఘ్ర ఫలాన్ని, రక్షణను, కామ్యసిద్ధిని, కార్యసిద్ధిని లభింప చేస్తుంది. అందరం భక్తితో " జై శ్రీరామ్ జై హనుమాన్ " అని వ్రాసి స్వామి వారి అనుగ్రహం పొందాలి. ఎంత ఆర్తితో స్మరిస్తే అంత త్వరగా అనుగ్రహిస్తాడు ఆ భగవంతుడు.

# పొన్నం....బండి సంజయ్ గెలిస్తే రాజకీయ సన్యాసం చేస్తావా?

- కరీంనగర్ ఫలితాలను రెఫరెండంగా భావించి మంత్రి పదవికి రాజీనామా చేస్తావా?
- కాంగ్రెస్ ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరు..?
- పొన్నం ప్రభాకర్ కు ముఖ్యమంత్రికి విభేదాలున్నాయ్..
- మంత్రి శ్రీధర్ బాబు తోనూ పొన్నం కు విభేదాలు....
- విభేదాలతోనే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎవరో తెలవని పరిస్థితి...
- ఎంపీగా పొన్నం లెక్కలేని అభివృద్ధి పనులు చేసినందుకే ప్రజలు డిపాజిట్లు రాకుండా చేశారు..
- కరీంనగర్లో మొఖం చెల్లకనే హుస్నాబాద్ కు పోయిండు...
- మంత్రిగా హుందాగా వ్యవహరించాల్సిన పొన్నం మతిభ్రమించి పనికిమాలిన వ్యాఖ్యలు చేస్తుండు..
- బండి సంజయ్ పై అనవసర వ్యాఖ్యలు చేసే పొన్నం.. బి ఆర్ఎస్ పార్టీ పై , ఎంపీగా పోటీ చేస్తున్న వినోద్ పై, ఆ పార్టీ అవినీతి అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదు..?
- మీడియా సమావేశంలోబిజెపి జిల్లా అధ్యక్షుడి గంగాడి కృష్ణారెడ్డి..



ప్రజాజ్యోతి బ్యూరో కరీంనగర్: కరీంనగర్ ఎంపీగా మళ్లీ బండి సంజయ్ కుమార్ గెలిస్తే మంత్రి పొన్నం ప్రభాకర్ రాజకీయ సన్యాసం చేస్తారా ..? మంత్రి పొన్నంకు దమ్ముంటే బిజెపి చేస్తున్న సవాల్ ను స్వీకరించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉమ్మడి జిల్లా మంత్రి శ్రీధర్ బాబుకు తీవ్ర విభేదాలు ఉన్నాయని, అందుకే కరీంనగర్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఎవరో నేటికీ తెలియని పరిస్థితి ఉందని, విభేదాల కారణంగానే ఇంకా కాంగ్రెస్ అధిష్టానం కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థిని డిక్లేర్ చేయలేదన్నారు. 60 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ లోనే రాచరిక పోకడలు ఉన్నాయని , అందుకే ఆ పార్టీ నేడు దేశంలో కనుమరుగే పరిస్థితి వచ్చిందన్నారు. అసలు ఆ పార్టీలో ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరు..? కెసిఆర్ బిఆర్ఎస్ మీద ఉన్న వ్యతిరేకత , ఆరు గ్యారంటీల ఆశ చూపెట్టి ఇక్కడ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ముఖ్యంగా 100 రోజుల్లో ఆరు గ్యారంటీల ను అమలు చేస్తామని ప్రజలను నమ్మించి మోసం చేసి, ఇప్పుడు పనికిమాలిన రాజకీయాల పై నే దృష్టి పెట్టి ,. అనవసర అంశాలు, విషయాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నం చేస్తుందన్నారు, అందులో ప్రధానంగా పొన్నం ప్రభాకర్ అదే పనిలో ఉన్నారని , నిరంతరం రాజకీయాలే తప్ప మంత్రిగా ఆయన శాఖ కోసం చేస్తున్న పని ఏమీ లేదన్నారు. అనునిత్యం బండి సంజయ్ కుమార్ ను తలుచుకోనిదే పొన్నంకు నిద్ర పట్టక మతిభ్రమిస్తుందన్నారు. బండి సంజయ్ కుమార్ పై అనవసర వ్యాఖ్యలు చేసే పొన్నం బిఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అభ్యర్థి వినోద్ పై, ఆ పార్టీ అవినీతి అక్రమాలపై ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లోపాయి కారి ఒప్పందాలతో ఎన్నికల్లో బండి సంజయ్ కుమార్ ను ఎదుర్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారని, దీన్ని ప్రజలంతా గమనిస్తున్నారని, ప్రజలే వీరికి తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ పార్లమెంటు నియోజకవర్గానికి చేసిన 12 వేల అభివృద్ధి కోట్ల పనులు కళ్ళముందు కనబడుతున్నాయన్నారు. రాజకీయాలే పరమావధిగా జీవించే టోళ్ళకు, కళ్ళుండి చూడలేని వాళ్లకు అభివృద్ధి కనబడదన్నారు. గతంలో పార్లమెంటు సభ్యులుగా పనిచేసిన పొన్నం ప్రభాకర్ లెక్కలేనన్ని అభివృద్ధి పనులు చేశారని, అందుకే ప్రజలు డిపాజిట్లు రాకుండా చేశారని , ఇక్కడ ముఖం చెల్లెకనే హుస్నాబాద్ కు పోయారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్ళ పల్లి శ్రీనివాస్ గౌడ్ మాడ వెంకట్ రెడ్డి బత్తుల లక్ష్మి నారాయణా మాజీ మేయర్ D శంకర్ జిల్లా ఉపాధ్యక్షులు కన్న కృష్ణా కార్పొరేటర్స్ అనూప్ కసార్ల ఆనంద్ రాపర్తి విజయా బండా రమణారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ మైనరీ మొర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి md ముజీబ్ బీజేపీ రాష్ట్ర కాన్సిల్ మెంబర్ దండు కొమురయ్య జిల్లా కార్యదర్శ రాపర్తి ప్రసాద్ మీడియా కన్వీనర్ కటకం లోకేష్ జిల్లా అధికార ప్రతినిధి ఎడమ సత్యనారయణ రెడ్డీ రాగి సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పాలనకు నిదర్శనం ఒడేడు బ్రిడ్జి.. నాణ్యత లోపించి కూలుతున్న బ్రిడ్జిపై గడ్డర్లు..

**మండల కాంగ్రెస్ నాయకులు.. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ..**



ముత్తారం ఏప్రిల్ ,23 (ప్రజా జ్యోతి) మండలంలోని ఓడేడు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గరిమెళ్ళపల్లి గ్రామాలను కలుపుతూ 2016 ఆగస్టు నెలలో 49 కోట్లతో మంజూరు చేసి మళ్లీ రెండో దఫాగా 11 కోట్లు కూడా మంజూరు చేసి ఎంత గొప్పగా ఆర్భాటంగా పనులు ప్రారంభించిన అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం ఆరోజు శాసనసభ్యులుగా ఉన్న ప్రస్తుతం జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఈ బ్రిడ్జిని 24 నెలల్లో పనులు పూర్తి చేసి ఉమ్మడి కరీంనగర్ మరియు వరంగల్ జిల్లాల ప్రజల ఆకాంక్ష నెరవేస్తానని ఎంతో గొప్పలు చెప్పినాడు కానీ కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టి స్థానిక నాయకత్వం మరియు ప్రస్తుత జెడ్పి చైర్మన్ అప్పటి ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అందరి టిఆర్ఎస్ సదర్ కాంట్రాక్టర్ ఎలా పనిచేస్తున్నానని చూడకుండా నాణ్యత లోపించినా కూడా ఎలాంటి పర్యవేక్షణ చేయకుండా నిమ్మకు నీరెత్తినట్టు చూసి చూడనట్టు వదిలేయడం వల్లనే ఈరోజు ఈ బ్రిడ్జి ఈ పరిస్థితి దాపురించింది అలాగే ఈ పెద్దపల్లి జిల్లాలో గోపాల్పూర్ ఓడేడు అడవి శ్రీరాంపూర్ ఖమ్మం పెల్లి గ్రామాల్లో చేపట్టిన చెక్ డ్యాములు నిర్మాణంలో నాణ్యత లోపించడం వల్ల వరదకు కొట్టకపోవడం జరిగింది ప్రతి పనిలో అప్పటి నున్న టిఆర్ఎస్ నాయకత్వం కమిషన్ల కోసం ఆశించి పనులు నాణ్యత లేకున్నా కళ్ళు మూసుకొని కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడం జరిగింది. ఈమధ్యలే బిఆర్ఎస్ వాళ్లు మళ్లీ ప్రజలకు వద్దకు వచ్చి ఓట్లు అడుగుతున్నారు ఇంత అవినీతి పాలనకు పాల్పడ్డ ఈ టీఆర్ఎస్ నాయకత్వానికి ప్రజల వద్ద ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని మరియు దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ ప్రస్తుత జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేయడం జరిగింది మరియు దీనిపై పూర్తి విచారణ చేపట్టి సదర్ కాంట్రాక్టర్ పై మరియు కమిషన్ తీసుకున్న నాయకులపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా గౌరవ మంత్రివర్యులు శ్రీ దుద్దిల శ్రీధర్ బాబు గారిని కాంగ్రెస్ నాయకులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో paccs చైర్మన్ యాదగిరిరావు ముత్తారం మండలం కిసాన్ సెల్ అధ్యక్షుడు గాదం శ్రీనివాస్ ముత్తారం మాజీ సర్పంచ్ రఫీ రజిత మరియు ఓడేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది

# ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలి

గోదావరిఖని, ఏప్రిల్ 23 (ప్రజా జ్యోతి) : ఈ పార్లమెంట్ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలని పెద్దపల్లిజిల్లా సంక్షేమాధికారి, స్వీప్ ప్రోగ్రాం పెద్దపల్లి జిల్లా నోడల్ అధికారి రవూఫ్ ఖాన్ , రామగుండం కార్పొరేషన్ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ కోరారు .మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో గోదావరిఖని లోని డిగ్రీ కళాశాలలు, మెడికల్ కళాశాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సంధర్భంగా వారు మాట్లాడుతూ స్వీప్ ప్రోగ్రాం లో భాగంగా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టి రానున్న లోక్ సభ ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలని, ఓటుకున్న ప్రాధాన్యత, శక్తిపై ఓటర్లలో అవగాహన పెంచేందుకు విస్తృత భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వివిధ అంశాల్లో పోటీలు, 2 కె రన్ తదితర కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎక్కడైతే ఓటు హక్కు ఉంటుందో అదే పోలింగ్ కేంద్రంలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ రోజున విద్యార్థులు స్వచ్ఛందంగా సేవలందించేందుకు సన్నద్ధం చేయాలని వారు కోరారు. అనంతరం తగిన సలహాలు సూచనలు అందజేశారు.ఈ సమావేశంలో అంగన్వాడీ సి డి పి ఓ స్వరూపా రాణి,వైద్య కళాశాల కార్యాలయ సూపరింటెండెంట్ పి. వి. ఉపేందర్ రావు , ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పి. రాజేష్,రామ కృష్ణ,మహర్షి డిగ్రీ కళాశాల అధ్యాపకులు రఘుపతి,గాంధీ మెమోరియల్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు రవీందర్,చైతన్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు ఏకాంతం,ట్రినిటీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు తాజొద్దీన్ బాబా పాల్గొన్నారు.









# అపర అయోధ్య లో అట్ట హాసంగా బండ్ల ఊరేగింపు జాతర

- వైభవంగా ఆలయం చుట్టు తిరిగిన బండ్లు
- ఏనుగు బండ్ల రాకతో సందడిగా ఇల్లందకుంట జాతర
- తిలకించేందుకు తరలివచ్చిన వేలాది మంది భక్తులు
- గండ దీపాలు ఎత్తిన మహిళలు
- ప్రత్యేక మొక్కులు తీర్చుకున్న సిరిసేడు, మర్రివానిపల్లి, భోగంపాడు గ్రామ భక్తులు
- అలరించిన డప్పు కళాకారుల విన్యాసాలు
- విద్యుత్ కాంతులతో ధగధగలాడిన ఆలయం





జమ్మికుంట, ఏప్రిల్23( ప్రజా జ్యోతి): ఇల్లందకుంట మండల కేంద్రంలోని అపర అయోధ్య శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాలలో ముఖ్య ఘట్టమైన బండ్ల జాతర మంగళవారం సాయంత్రం అట్టహాసంగా మొదలైంది.... ఆనవాయితీ ప్రకారం సీతారామచంద్రస్వామి దేవస్థానానికి దగ్గరలో ఉన్నటువంటి వివిధ వందలాది గ్రామాల నుండి వారి యొక్క ఎడ్లబండ్లను, ట్రాక్టర్,ట్రాలీ,కార్లను సర్వాంగ సుందరంగా అలంకరించుకుని ఆలయం చుట్టు 5 ప్రదక్షిణలు చేపించి స్వామి వారిని కుటుంబ సభ్యులతో భక్తులు దర్శించుకొని వెళ్తారు..ఎడ్ల బండ్లకు రంగురంగుల చీరలతో అలంకరించిన బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని తిలకించేందుకు వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయం విద్యుత్ కాంతులతో దగదగలాడింది.



**అశ్వవాహనం పై సీతారాముల శోభాయాత్ర :**

ఇల్లందకుంట గ్రామం నుండి సీతారామచంద్రస్వామి దేవాలయం వరకు అశ్వవాహనం పై శ్రీ సీతారాములు, లక్ష్మణుడు, ఆంజనేయుని వేషాలతో చిన్నారులు అలరిస్తూ శోభాయాత్రగా రంగురంగు లైట్లతో, మహిళల కోలాటం ఆటలతో,డిజే పాటలతో ,డప్పు చప్పులతో గ్రామ ప్రజలను, జాతరకు వచ్చిన భక్తులను కనువిందు చేశారు..

**ఏనుగు బండ్లు, గండ దీపాలు ప్రత్యేక ఆకర్షణ :**

ఇల్లందకుంట మండలంలోని మర్రివానపల్లి, బోగంపాడు, సిరిసేడు గ్రామాల నుండి భక్తులు వారి కోరిన కోరికలు తీర్చిన కొంగుబంగారమైన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామికి ఆనవాయితీగా ఎడ్ల బండ్లపై, ట్రాక్టర్ లపై ఏనుగు బొమ్మలను తయారు చేసి సీతారాముల చిత్ర పటాలను బిగించి వాటికి రంగు రంగుల లైట్స్,డిజే బాక్సులు ఏర్పాటు చేసుకొని డబ్బు చప్పుళ్లతో రాత్రి 7గంటల నుండి రాత్రి 12గంటల వరకు ఇల్లందకుంట జాతరకు ఊరేగింపుగా వెళ్లి సీతారామచంద్ర స్వామి దేవస్థానం చుట్టూ ఐదు ప్రదక్షిణలు ఏనుగు బండ్లు తిరిగి బండ్లను విడిచి స్వామి వారిని దర్శనం చేసుకున్నారు... పెద్ద ఎత్తున వేల సంఖ్యలో మహిళలు ఆనవాయితీగా గండ దీపాలను తలపై ఎత్తుకొని చుట్టుపక్కల గ్రామాల నుండి ఆలయం వద్దకు కాలినడకన వచ్చి ఆలయంలో స్వామివారికి గండ దీపాలు సమర్పించారు.... వీటితో పాటు కొందరు భక్తులు మేకపోతుల బండ్లను చిన్నగా తయారు చేసి బండ్ల జాతరకు తీసుకొని వచ్చి మొక్కు చెల్లించారు..జాతరలో ఏనుగు బండ్లు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి...

**పోలీసు భారీ బందోబస్తు:**

బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి ఆదేశాల మేరకు జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజకుమార్ దగ్గరుండి పోలీస్ సిబ్బంది తో పర్యవేక్షించారు.ఇతర శాఖలతో ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నారు.

